క్లుప్తంగా

6న ఆర్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో విజయదశమి ఉత్సవం

కామారెడ్డి అర్బన్ : రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్‌ఎస్‌ఎస్) నగర విజయ దశమి ఉత్సవం ఈనెల 6న నిర్వహిస్తున్నట్లు అధ్యక్షుడు కొమిరెడ్డి స్వామి తెలిపారు. పట్టణంలోని సరస్వతి విద్యా మందిర్ హైస్కూల్‌లో ఉదయం 7:30 గంటలకు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రధాన వక్తగా తెలంగాణ ప్రాంత కార్యకారిణి బూర్ల దక్షిణమూర్తి పాల్గొంటారని తెలిపారు.

గ్రామాభివృద్ధి కమిటీ చైర్మన్‌గా మధుసూదన్‌రావు



సదాశివనగర్(ఎల్లారెడ్డి) : మండలంలోని తిర్మన్‌పల్లిలో గురువారం గ్రామాభివృద్ధి కమిటీ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామ కమిటీ అధ్యక్షుడిగా ఆరె మధుసూదన్ రావు, ఉపాధ్యక్షులుగా నారెడ్డి చిన్న బాల్‌రెడ్డి, సుద్దపల్లి సాయిలు, కార్యదర్శులుగా జిన్న తిరుపతి, మార చిన్న బాల్‌రెడ్డి, మార శ్రీనివాస్, శంకర్ తదితరులున్నారు.

ఏఎంసీ చైర్మన్‌కు సన్మానం



సదాశివనగర్(ఎల్లారెడ్డి): సదాశివనగర్ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా నియామకమైన సంగ్యానాయక్‌ను యాచారంకు చెందిన గిరిజన నాయకులు గురువారం సన్మానించారు. ఈ సందర్భంగా సంగ్యానాయక్ మాట్లాడుతూ రైతుల సమస్యల పట్ల ప్రత్యేక దృష్టి వహిస్తానన్నారు. గిరిజన నాయకులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు గురుకుల విద్యార్థిని



వై సాత్విక

బాన్సువాడ రూరల్ : మండలంలోని బోర్లం క్యాంప్‌లో తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల విద్యార్థిని వై సాత్విక రాష్ట్రస్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపల్ శైజల తెలిపారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్‌జీఎఫ్) అండర్–17 హ్యాండ్‌బాల్ పోటీల్లో జిల్లాస్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చి త్వరలో నారాయణపేట్‌లో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైందన్నారు. విద్యార్థిని సాత్వికను వైస్ ప్రిన్సిపల్ రమాదేవి, సునీతతో పాటు పీఈటీ సుప్రియ అభినందించారు.

క్రికెట్ టోర్నీ ప్రారంభం



నిజాంసాగర్(జుక్కల్) : జుక్కల్ మండలం పెద్ద ఎడ్గి గ్రామంలో బుధవారం యూత్ ఆధ్వర్యంలో ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అస్పత్ వార్ వినోద్ ప్రారంభించారు. యువకుల్లో దాగి ఉన్న నేపుణ్యతను వెలికి తీసేందుకు క్రీడలు ఎంతో అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ వైద్యుడు బండివార్ విజయ్ నాయకులు లక్ష్మణ్ తదితరులు ఉన్నారు.

ఎస్ఆర్‌కే కళాశాలలో గ్రాడ్యుయేషన్ డే



కామారెడ్డి టౌన్ : జిల్లా కేంద్రంలోని ఎస్ఆర్‌కే పీజీ, డిగ్రీ కళాశాలలో గురువారం ఘనంగా గ్రాడ్యుయేషన్‌డే ను నిర్వహించారు. ముఖ్య అతిథిగా తెయూ సౌత్ క్యాంపస్ ప్రిన్సిపల్ ఆర్ సుధాకర్ హాజరై మాట్లాడారు. ఆర్కే గ్రూప్స్ కరస్పాండెంట్ జైపాల్‌రెడ్డి, కళాశాల చైర్మన్ భాస్కర్‌రావు, ప్రిన్సిపల్ దత్తాత్రి, మధుసుదన్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి తదితరులున్నారు.

న్యాయవాదుల విధుల బహిష్కరణ



ఎల్లారెడ్డిరూరల్(ఎల్లారెడ్డి) : ఎల్లారెడ్డి మున్సిఫ్ కోర్టులో న్యాయవాదులు గురువారం విధులను బహిష్కరించారు. నాంపల్లి కోర్టులో న్యాయవాదిపై జరిగిన దాడికి నిరసనగా ఎల్లారెడ్డిలో న్యాయవాదులు విధులను బహిష్కరించి నిరసన తెలిపారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు నవీద్, అడ్వకేట్లు సతీష్, పండరి. శ్రీనివాస్, శ్రీకాంత్, గోపాల్‌రావు, సాయిబాబా, సాయిప్రకాష్ దేశ్‌పాండే తదితరులున్నారు.



సర్వేను పరిశీలిస్తున్న సబ్‌కలెక్టర్ కిరణ్మయి

అచ్చాయపల్లిలో సర్వేను పరిశీలిస్తున్న ఆర్డీవో ప్రభాకర్

జుక్కల్ మండలంలోని లొంగన్‌లో..

సర్వేను సమర్థవంతంగా చేపట్టాలి

- నియోజకవర్గాల్లో ప్రారంభమైన డిజిటల్ సర్వే
- ప్రత్యేక బృందాల ద్వారా వివరాల సేకరణ
- తనిఖీలు చేస్తున్న అధికారులు



సిద్దాపూర్‌లో ఫ్యామిలీ డిజిటల్ కార్డుల జారీ కోసం సర్వే చేస్తున్న అధికారులు



రాజాఖాన్ పేటలో సర్వే చేస్తున్న సిబ్బంది

బాన్సువాడ రూరల్ : నియోజకవర్గంలో ఫ్యామిలీ డిజిటల్ కార్డుల సర్వేను సమర్థవంతంగా చేపట్టాలని బాన్సువాడ సబ్ కలెక్టర్ డా కిరణ్మయి అధికారులకు సూచించారు. గురువారం ఆమె బాన్సువాడ మండలం నాగారంలో పైలట్ ప్రాజెక్టులో భాగంగా చేపడుతున్న సర్వేను పరిశీలించారు. ఎంపీడీవో బషీరుద్దీన్, ఎంపీవో సత్యనారాయణరెడ్డి, కార్యదర్శులు నవీన్, సృజన్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

నాగిరెడ్డిపేట(ఎల్లారెడ్డి) : నియోజకవర్గంలో హెల్త్ డిజిటల్ కార్డ్ సర్వే కోసం పైలట్ గ్రామంగా ఎంపికచేసిన నాగిరెడ్డిపేట మండలంలోని అచ్చాయపల్లిలో గురువారం ఎంపీడీవో ప్రభాకరచారి ఆధ్వర్యంలో అధికారులు సర్వే చేపట్టారు. సర్వేను ఎల్లారెడ్డి ఆర్డీవో ప్రభాకర్ పరిశీలించారు. ఆర్ఐ మహ్మద్, కార్యదర్శి వెంకటరాములు ఉన్నారు.

నిజాంసాగర్(జుక్కల్) : జుక్కల్ మండలం లొంగన్‌లో డిజిటల్ కార్డుల నమోదు ప్రక్రియకు గురువారం మండల అధికారులు ఇంటింటా సర్వే చేపట్టారు. నోడల్ అధికారి బావయ్య, ఎంపీడీవో శ్రీనివాస్, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

పిట్లం(జుక్కల్) : మండలంలోని సిద్దాపూర్ గ్రామంలో పైలట్ ప్రాజెక్ట్ కింద అధికారులు గురువారం ఫ్యామిలీ డిజిటల్ కార్డుల జారీ కోసం సర్వేను ఎంపీడీవో కమలాకర్ పరిశీలించారు. జిల్లా వెల్ఫేర్ అధికారి భావయ్య, పంచాయతీ కార్యదర్శులు ఉదయ్ కిరణ్, అంగన్‌వాడీ టీచర్లు స్వరూప, విజయ, ఏఎన్ఎం సుశీల, ఆశవర్కర్ సరస్వతి పాల్గొన్నారు.

మాచారెడ్డి : మండలంలోని రాజాఖాన్ పేటలో ప్రయోగాత్మకంగా కామారెడ్డి డీపీవో శ్రీనివాస్ రావు, ఎంపీడీవో గోపి బాబు,ఎంపీవో నాగరాజు లు ఇంటింట సర్వే నిర్వహించారు.

బాన్సువాడ రూరల్ : బాన్సువాడ మండలంలోని నాగారంలో గురువారం అధికారులు ఇంటింటా సర్వే చేపట్టారు. ఎంపీడీవో బషీరుద్దీన్, ఎంపీవో సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శులు సృజన్ రెడ్డి, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

బాన్సువాడ : తెలంగాణ ఫ్యామిలీ డిజిటల్ కార్డు సర్వేను గురువారం బాన్సువాడ పట్టణంలోని 1వ వార్డులో నిర్వహించారు. ఈ సర్వేలో మున్సిపల్ అధికారులు మల్లికార్జున్‌రెడ్డి, బాల్‌రాజ్, వార్డు కౌన్సిలర్ ఆమెర్ తదితరులు ఉన్నారు.

ఎల్లారెడ్డి: ఎల్లారెడ్డి పట్టణంలోని 12వ వార్డులో మున్సిపల్ అధికారులు ఇంటింటా డిజిటల్ కార్డుల సర్వేను గురువారం నిర్వహించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ నీలకంఠం, సర్వే అధికారులు ఉన్నారు.



బాన్సువాడ మండలంలోని నాగారంలో..

బాన్సువాడ పట్టణంలోని 1వ వార్డులో..

ఎల్లారెడ్డిలోని 12వ వార్డులో..

బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో..



జిల్లా కేంద్రంలోని పీఎంహెచ్ కాలనీలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు



భిక్కనూరులోని నగరేశ్వరాలయంలో..



మద్నూర్‌లో బతుకమ్మ ఆడుతున్న చిన్నారులు

మద్నూర్(జుక్కల్) : బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతికి ప్రతీక అని అంగన్‌వాడీ టీచర్లు పేర్కొన్నారు. మద్నూర్ మండల కేంద్రంలోని హౌసింగ్‌బోర్డులోని అంగన్‌వాడీ కేంద్రంలో గురువారం బతుకమ్మ ఉత్సవాలు నిర్వహించారు. తెలంగాణ మహిళలు బతుకమ్మ పండుగను ఆనందోత్సాహాలతో జరుపుకోవాలన్నారు.

కామారెడ్డి పట్టణంలో..

కామారెడ్డి టౌన్ : జిల్లా కేంద్రంలో బతుకమ్మ సంబురాలు కొనసాగుతున్నాయి. గురువారం పట్టణంలోని మహిళలు తీరొక్కపువ్వులతో బతుకమ్మలను అందంగా తయారు చేసి పాటలపై ఆటలు ఆడారు. స్థానిక చెరువుల్లో, నీటి కుండీలలో నిమజ్జనం చేశారు.

భిక్కనూరులో..

భిక్కనూరు : మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో బతుకమ్మ సంబురాలు ఘనంగా కొనసాగుతున్నాయి. గురువారం అన్ని గ్రామాల్లో మహిళలు వీధుల్లో బతుకమ్మలు ఉంచి ఆడిపాడారు. అనంతరం స్థానిక చెరువుల్లో బతుకమ్మలను నిమజ్జనం చేశారు.

చలో కామారెడ్డిని సక్సెస్ చేయాలి



తాడ్వాయి(ఎల్లారెడ్డి) : జిల్లా కేంద్రంలో ఈనెల 5వ తేదీన జరుగే చలో కామారెడ్డి కార్యక్రమానికి భారీ సంఖ్యలో తరలిరావాలని భారతీయ కిసాన్ సంఘ్ ప్రతినిధులు అన్నారు. మండల కేంద్రంలో గురువారం సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో రైతుల సమస్యలపై చర్చిస్తామన్నారు.

ప్రతిఒక్కరూ ఇంటి పన్ను కట్టాలి



పెద్దకొడప్‌గల్(జుక్కల్) : ప్రతిఒక్కరూ ఇంటి పన్ను కట్టుకోవాలని పంచాయతీ కార్యదర్శి శ్రీను తెలిపారు. గురువారం మండల కేంద్రంలో ఇంటింటికీ తిరుగుతూ ఇంటి పన్ను వసూలు కార్యక్రమం నిర్వహించారు. ప్రతిఒక్కరూ ఇంటి ఎప్పడికప్పుడు కట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు ఉన్నారు.

బతుకమ్మ, దసరా పండుగలకు ఏర్పాట్లు చేయాలి



బీబీపేట: బతుకమ్మ, దసరా ఏర్పాట్లు పూర్తి చేయాలని, మహిళలకు బతుకమ్మ ఘాట్ల వద్ద ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ఎంపీడీవో పూర్ణ చంద్రోదయకుమార్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో కార్యదర్శులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గత పదిహేను రోజుల కార్యక్రమంలో చేసిన పనుల గురించి వివరాలు తెలుసుకున్నారు. చెరువుల వద్ద పిచ్చి మొక్కల తొలగించాలని, లైట్లు ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో ఎంపీవో కృష్ణ, కార్యదర్శులు పాల్గొన్నారు.

పీసీసీ చీఫ్ సన్మాన సభకు తరలిరావాలి



బాన్సువాడ : నిజామాబాద్‌లో జరిగే శనివారం టీపీసీసీ అధ్యక్షుడి సన్మాన సభకు కాంగ్రెస్ శ్రేణులు భారీగా తరలిరావాలని ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాల్‌రాజ్ పిలుపునిచ్చారు. బాన్సువాడలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీసీసీ చీఫ్ మొట్టమొదటి సారిగా జిల్లాకు వస్తున్నందున, జిల్లా కేంద్రంలోని కలెక్టర్ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసే సన్మాన సభకు తరలిరావాలన్నారు. కాంగ్రెస్ నాయకులు ఖలేక్, కృష్ణారెడ్డి, శంకర్‌గౌడ్, గోపాల్‌రెడ్డి, మధుసూదన్ రెడ్డి, మోహన్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

పీసీసీ అధ్యక్షుడిని ఘనంగా స్వాగతిద్దాం



భిక్కనూరు : పీసీసీ అధ్యక్షుడిగా పదవీ బాధ్యతలు చేపట్టిన తర్వాత మొదటిసారిగా శుక్రవారం నిజామాబాద్‌కు విచ్చేస్తున్న మహేష్‌గౌడ్‌కు భిక్కనూరు టోల్‌ప్లాజా ఘన స్వాగతం పలుకుతున్నట్లు కాంగ్రెస్ రాష్ట్రకార్యదర్శి ఇంద్రకరణ్‌రెడ్డి, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు చంద్రకాంత్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బల్యాల సుదర్శన్, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు భీంరెడ్డి, మాజీ ఎంపీపీ జాంగారి గాలిరెడ్డిలు తెలిపారు. కాంగ్రెస్‌కార్యకర్తలు అభిమానులు తరలిరావాలన్నారు.

ప్రారంభమైన దేవి నవరాత్రులు



పిట్లంలో దుర్గామాతకు పూజలు చేస్తున్న మహిళలు



బీబీపేటలో దుర్గమ్మ విగ్రహాన్ని ఊరేగిస్తున్న భక్తులు



ఎల్లారెడ్డి చైతన్య యూత్ ఆధ్వర్యంలో..



గోర్గల్‌లో దుర్గామాత మండపంలో పూజలు



మహమ్మద్ నగర్‌లో..



గాంధారిలో కొలువైన దుర్గామాత



బాన్సువాడలో దుర్గామాత విగ్రహ శోభాయాత్ర



ఇబ్రాహింపేట్ గ్రామంలో..



మాలలు ధరించిన దేవునిపల్లి యువకులు



మద్నూర్‌లో దుర్గామాత వద్ద విద్యుత్ కాంతులు



ఎల్లారెడ్డిలో వైశ్యసంఘం ఆధ్వర్యంలో మాలలు ధరించిన సభ్యులు



దోమకొండలోని చాముండేశ్వరి ఆలయంలో..



రాజంపేటలో ప్రతిష్ఠించిన 25 తలల రూపంలో ఉన్న అమ్మవారి విగ్రహం



సదాశివనగర్‌లో దుర్గామాత ఊరేగింపులో భక్తులు



భిక్కనూరులో దుర్గామాతకు ఎమ్మెల్యే కేవీఆర్ పంపించిన పట్టుచీరను అందజేస్తున్న బీజేపీ నేతలు



భిక్కనూరులో భారత్ దుర్గా సేవాసమితి ఆధ్వర్యంలో..

జిల్లావ్యాప్తంగా శరన్నవరాత్రి ఉత్సవాలు గురువారం ఘనంగా ప్రారంభమయ్యాయి. అమ్మవారు భక్తుల పూజలందుకుంటున్నారు.

– సాక్షి నెట్‌వర్క్

వరి పంట పరిశీలన



ఎల్లారెడ్డిరూరల్(ఎల్లారెడ్డి) : ఎల్లారెడ్డి మండలంలోని అన్నాసాగర్‌లో వరి పంటలను ఏఈవో రాజాగౌడ్ గురువారం పరిశీలించారు. వరి పంటలకు దోమకాండంపై రసం పీలుస్తున్నాయని, దీని నివారణకు నివారణకు మెట్రోజోన్ 120 గ్రాములు 200 లీటర్ల నీటిలో కలిపి ఎకరాకు పిచికారి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రైతులు సాయిలు, పోచయ్య తదితరులున్నారు.

ప్రమాద బీమా చెక్కు అందజేత



లింగంపేట(ఎల్లారెడ్డి): మండలంలోని నల్లమడుగు తండాకు చెందిన ధనావత్ శ్రీనివాస్ కొంత కాలం క్రితం ప్రమాదవశాత్తు ట్రాక్టర్ కిందపడి మృతి చెందడంతో బీఆర్ఎస్ సభ్యత్వ బీమా రూ. 2 లక్షల చెక్కును మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ కుటుంబ సభ్యులకు గురువారం అందజేశారు. గ్రంథాలయ మాజీ చైర్మన్ సంపత్‌గౌడ్, గాండ్ల నర్సింలు, ముదాం సాయిలు తదితరులున్నారు.

ప్లాస్టిక్‌ను నిషేధించాలి

లింగంపేట(ఎల్లారెడ్డి) : ప్రతిఒక్కరూ ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించాలని డీఎల్‌పీవో సురేందర్ సూచించారు. గురువారం ఆయన లింగంపేట మండలం పోల్కంపేట గ్రామంలో ఏర్పాటు చేసిన స్వచ్ఛతా హి సేవ ప్లాస్టిక్ నిర్మూలనలో భాగంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. ఇళ్లలో ప్లాస్టిక్ కవర్లు, సామాగ్రిని వాడవద్దన్నారు. వాటి ద్వారా వ్యాధులు, క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉందన్నారు. జీపీ సిబ్బందికి ఐడీ కార్డులు, ఇన్సూరెన్స్ చేయించారు. ఎస్‌బీఎం కోర్డినేటర్ నారాయణ, ఎంపీడీవో నరేశ్, ఎంపీవో మలహరి, కార్యదర్శి అశ్వక్, సీసీ మన్సూర్‌ఖాన్, సీఏ నవనీత, రాణి తదితరులున్నారు.



కార్మికులను సన్మానించిన డీఎల్‌పీవో సురేందర్

సంక్షిప్తం

యువతిని సన్మానించిన గ్రామస్తులు..



తాడ్వాయి(ఎల్లారెడ్డి) : మండల కేంద్రానికి చెందిన పీసు రాజిరెడ్డి కూతురైన పీసు రుచిత బ్యాంకు మేనేజరుగా ఎంపికయ్యారని గ్రామస్తులు తెలిపారు. మహారాష్ట్రలోని షోలాపూర్‌లో బ్యాంకులో మేనేజరుగా ఆమె పనిచేయనున్నారన్నారు.

బహిరంగ సభను సక్సెస్ చేయాలి

సదాశివనగర్(ఎల్లారెడ్డి) : కామారెడ్డి పట్టణంలో శనివారం భారతీయ కిసాన్ ఆధ్వర్యంలో నిర్వహించే రైతులతో నిర్వహించే భారీ బహిరంగ సభను సక్సెస్ చేయాలని భారతీయ కిసాన్ సంఘ్ మండలాధ్యక్షుడు నర్సారెడ్డి తెలిపారు.

డెలివరీ బాయ్స్ కోసం దరఖాస్తుల ఆహ్వానం

కామారెడ్డి అర్బన్ : రాష్ట్ర ఓవర్‌సిస్ మ్యాన్‌పవర్ కంపెనీ (టామ్‌కామ్) ద్వారా నైపుణ్యం కలిగిన కార్మికులకు దుబాయ్‌లో ఫుడ్ డెలివరి బాయ్స్ ఉద్యోగాల కోసం ఈనెల 7న డీఈవో కార్యాలయంలో నమోదు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు టామ్‌కామ్ ఒక ప్రకటనలో తెలిపింది. కనీసం పదోతరగతి పాసై 21 నుంచి 40 ఏళ్ల లోపు ఉన్న యువకులు తమ పేర్లను నమోదు చేసుకోవాలని టామ్‌కామ్ కోరింది.

కేటీఆర్ దిష్టిబొమ్మ దహనం

కామారెడ్డి టౌన్ : యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో గురువారం జిల్లా కేంద్రంలో కేటీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. రాష్ట్ర మహిళా మంత్రి సురేఖపై అవమానం పర్చేవిధంగా వాఖ్యానించాడని కేటీఆర్‌పై నాయకులు మండిపడ్డారు. కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్, రాజారెడ్డి, సమరసింహారెడ్డి, శ్రీనివాస్, అజమాత్‌అలీ తదితరులు పాల్గొన్నారు.

5న కామారెడ్డిలో సీఎం కప్ ర్యాలీ

కామారెడ్డి అర్బన్ : సీఎం కప్–2024 టార్చ్ రిలే ర్యాలీ ఈనెల 5న శనివారం భిక్కనూర్ మండలం జంగంపల్లికి చేరుకుంటుందని, అక్కడి నుంచి కామారెడ్డి సిరిసిల్ల రోడ్డు నుంచి కొత్త బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించనున్నట్లు జిల్లా యువజన, క్రీడల అధికారి ఒక ప్రకటనలో తెలిపారు.

వారంలో కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తాం



నాగిరెడ్డిపేట(ఎల్లారెడ్డి) : వారంరోజుల్లో గ్రామాల్లో ధాన్యం కొనుగోలుకేంద్రాలను ప్రారంభిస్తామని నాగిరెడ్డిపేట మండలంలోని తాండూర్ సొసైటీ చైర్మన్ గంగారెడ్డి సూచించారు. మండలంలోని తాండూర్‌లో గురువారం రైతులతో సమావేశం నిర్వహించారు. సొసైటీ సీఈవో జైపాల్‌రెడ్డితో పాటు పలువురు డైరెక్టర్లు, రైతులు పాల్గొన్నారు.

సెల్‌ఫోన్ అప్పగింత

ఎల్లారెడ్డి : సెల్‌ఫోన్ పోగొట్టుకున్న బాధితుడికి ఎస్సై మహేశ్ గురువారం సెల్‌ఫోన్‌ను అప్పగించారు. ఎల్లారెడ్డికి చెందిన కొట్టమోళ్ల అక్షయ అను వ్యక్తి సెల్‌ఫోన్ పోగొట్టుకోవడంతో ఆన్‌లైన్‌లో వచ్చిన ఫిర్యాదుతో సీఈఐఆర్ పోర్టల్ ద్వారా ఆచూకీని కనుక్కొని బాధితుడికి అందించామన్నారు.